2024 (1) THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

గౌరవనీయ న్యాయమూర్తి లక్ష్మీ నారాయణ అలిశెట్టి

సివిల్ రివిజన్ పిటిషన్ నెం.2192/2023

తీర్పు తేదీ: 08.04.2024

ఫణి రాఘవలు మేదూరి

వర్సెస్

లక్ష్మి మేదూరి మరియు మరొకరు

ఉత్తర్వు:

హైదరాబాద్ లోని I వ అదనపు కుటుంబ న్యాయస్థానం O.P.No.489/2020 లో నాటి I.A.No.277/2021 లో జారీ చేసిన14.09.2022 నాటి ఉత్తర్వును పక్కన పెట్టాలని కోరుతూ ఈ సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేయబడింది.

2. క్రాంతి కొండపల్లి ను O.P.లో రెండవ ప్రతివాదిగా చేర్చడానికి, CPC యొక్క ఆర్డర్ I రూల్ 10(2) క్రింద పైన పేర్కొన్న దరఖాస్తును పిటిషనర్ దాఖలు చేశాడు. ఆక్షేపిత ఉత్తర్వు ద్వారా, విచారణ కోర్టు ఈ దరఖాస్తును కొట్టివేసింది.

3. పిటిషనర్ తరపున రికార్డులో ఉన్న న్యాయవాది శ్రీమతి వి.ప్రీతి రెడ్డి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ న్యాయవాది శ్రీ జె.ప్రభాకర్ వాదనలు మరియు ప్రతివాదుల తరపున న్యాయవాది శ్రీ సి.హెచ్. కోటేశ్వరరావు వాదనలు విన్నాను. రికార్డులో అందుబాటులో ఉన్న మొత్తం విషయాలను పరిశీలించాను.

4. ప్రతివాది–భార్య క్రూరత్వం మరియు వ్యభిచారము కారణంగా తనకు మరియు ప్రతివాది–భార్యకు మధ్య వివాహాన్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషనర్–భర్త విడాకుల డిక్రీని మంజూరు చేయాలని O.P. దాఖలు చేశారు.

5. CPC యొక్క ఆర్డర్ I రూల్ 10 (2) క్రింద పైన పేర్కొన్న O.P. లో క్రాంతి కొండపల్లిని ప్రతివాది నెం. 2 గా చేర్చాలని అభ్యర్థిస్తు పిటిషనర్ ఒక దరఖాస్తును దాఖలు చేశారు.

6. దరఖాస్తుకు మద్దతుగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో, 25.02.2019 న తనకు క్రాంతి కొండపల్లి అనే వ్యక్తి నుండి కాల్ వచ్చిందని, అప్పటికి తనకు కాబోయే భార్య అయిన ప్రతివాదితో ప్రేమలో ఉన్నానని, అతను ప్రతివాదితో కలిసి వైజాగ్ వెళ్లి నిశ్చితార్థాన్ని విరమించమని పిటిషనర్ను అభ్యర్థించారని పిటిషనర్ ఆరోపించారు. ప్రశ్నించినప్పుడు, గత ఆరు నెలలుగా క్రాంతి కొండపల్లితో తనకు సంబంధం ఉందని, అతనితో విడిపోయానని ప్రతివాది అంగీకరించింది. పిటిషనర్ తో తన వివాహాన్ని నాశనం చేస్తానని, ఆమెను చంపేస్తానని క్రాంతి కొండపల్లి బెదిరించడంతో ప్రాణ భయం తో క్రాంతి కొండపల్లితో విశాఖకు వెళ్లానని ఆమె అంగీకరించింది. ఇదంతా విన్న పిటిషనర్ చాలా కలత చెందాడు, కానీ ప్రతివాది ఆ క్రాంతి కొండపల్లిని మళ్లీ ఎప్పటికీ సంప్రదించనని, అతనితో సంబంధాన్ని పూర్తిగా తెంచుకున్నానని హామీ ఇచ్చింది, అందువల్ల ప్రతివాది పై విశ్వాసంతో అతను ప్రతివాదిని వివాహం చేసుకున్నాడు.

6.1. తరువాత, వివాహం తరువాత కూడా ప్రతివాది తన అక్రమ సంబంధం గురించి దాచుకోవాలనుకున్నందున తన మిత్రులు జి.అనూష మరియు రమ్యతో కాన్ఫరెన్స్ కాల్స్ ద్వారా క్రాంతి కొండపల్లి తో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరిపారని ఆరోపణ చేయబడింది. పిటిషనర్ పెళ్లి తర్వాత కూడా ప్రతివాది క్రాంతి కొండపల్లి తో సంప్రదింపులు ఉన్నట్లు మరియు గతంలో క్రాంతి యొక్క బిడ్డను గర్భస్రావం చేసినట్లు చూపించే కొన్ని ఇమెయిల్స్ కూడా కనుగొన్నాడు. ప్రతివాది అర్ధరాత్రి సమయంలో క్రాంతి కొండపల్లితో చాటింగ్ చేస్తుండగా, పిటిషనర్ ప్రత్యక్షంగా పట్టుకున్నాడు. అందువల్ల, ఈ పరిస్థితులలో, ఈ క్రాంతి కొండపల్లిని O.P. లో ప్రతివాది నెం. 2 గా చేర్చాలని ఆయన కోర్టును అభ్యర్థించారు.

7. క్రాంతి కొండపల్లి అనే వ్యక్తితో ఆమె అక్రమ సంబంధానికి సంబంధించి ఆమెపై వచ్చిన ప్రతి ఆరోపణను ప్రతివాది ఖండిస్తూ కౌంటర్ అఫిడవిట్ ను దాఖలు చేసింది. మరోవైపు, క్రాంతి కొండపల్లితో తనకు అక్రమ సంబంధం ఉందని అనుమానిస్తూ పిటిషనర్ తనను హింసించి, వేధించేవాడని ఆమె పేర్కొంది. పిటిషనర్, ఆమెను తన మనోభావాలతో బ్లాక్ మెయిల్ చేసేవాడు మరియు ఆమెను తన స్నేహితులను కలవడానికి మరియు ఆమె తల్లి ఇంటికి వెళ్ళడానికి కూడా అనుమతించలేదు. పిటిషనర్ తనను ఏ విధంగా అయినా వదిలించుకోవాలనే ఉద్దేశ్యంతో మరియు తన చెడు కోరికల కోసం కథను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాడని మరియు ఆమెకు సమాజంలో అవమానం కలిగించడానికి అతను ఆమెపై అన్ని తప్పుడు మరియు అసత్య ఆరోపణలతో

ప్రస్తుత పిటిషన్ దాఖలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని పేర్కొంది. అందువల్ల, పిటిషన్ను కొట్టివేయాలని ఆమె అభ్యర్థించింది.

8. ట్రయల్ కోర్టు ముందు, ప్రతిపాదిత పక్షం అంటే క్రాంతి కొండపల్లి ఏకపక్షంగా ఉండిపోయాడు.

9. వ్యభిచారము మరియు క్రూరత్వం ఆధారంగా విడాకులు కోరుతూ O.P. దాఖలు చేయబడిందని, దరఖాస్తుతో పాటు దాఖలు చేసిన అనేక పత్రాలను పరిగణనలోకి తీసుకోవడంలో ట్రయల్ కోర్టు విఫలమైందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు, దీని పరిశీలన 'వ్యభిచారము' సమస్య విచారణ చేయదగిన సమస్యలలో ఒకటి అని చూపిస్తుంది. వ్యభిచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి O.P.కి అవసరమైన, సరైన పక్షం అని ఆయన వాదించారు.

10. తరువాత, ప్రతిపాదిత ప్రత్యర్థి భార్య అయిన ఇందిర అనే వ్యక్తి, విచారణ కోర్టు ముందు థర్డ్ పార్టీ అఫిడవిట్ దాఖలు చేసిందని, అందులో ఆమె తన భర్త క్రాంతి కొండపల్లి మరియు ప్రతివాది ఇద్దరూ నిరంతరం సంబంధంలో ఉన్నారని న్యాయవాది సమర్పించారు మరియు డిక్రీనీ కోరుతూ ఆమె XIV అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, విజయవాడ కోర్టు లో O.P.No.341/2021 దాఖలు చేసింది మరియు ఇది 28.03.2022 న డిక్రీ చేయబడినది. అయితే, పేర్కొనబడిన వాస్తవాన్ని, వాట్సప్ చాట్లు మరియు ప్రతివాది మరియు చేర్చబడిన ప్రతివాది ల మధ్య సిడి రికార్డింగ్ లను పట్టించుకోకుండా విచారణ కోర్టు దరఖాస్తును కొట్టివేసింది. అందువల్ల, ఈ రివిజన్ పిటిషన్ను అనుమతించాలని ఆయన ప్రార్థించారు.

11. అతని వాదనలకు మద్దతుగా, పిటిషనర్ తరపు న్యాయవాది **మీరపాల వెంకట రమణ వర్సెస్ మీరపాల పెద్దిరాజు, Ch.పద్మావతి వర్సెస్. Ch.సాయి బాబు మరియు రాధికా @M.లావణ్య వర్సెస్. M.లోకెందర్ లో** పూర్వపు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయాలపై ఆధారపడ్డారు.

12. మీరపాల వెంకట రమణ కేసులో (1వ పైన పేర్కొన్న), క్రింద పేర్కొన్న విధంగా నిర్ణయించింది:-

> "అప్పీలుదారు తన అత్తగారి ఇంటికి సమీపంలో నివసిస్తున్న మీసల సత్యనారాయణ్ అనే వ్యక్తితో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నారని ప్రత్యేకంగా ఆరోపించబడింది. మీసల సత్యనారాయణ ను పార్టీగా చేయలేదు, వాస్తవానికి, అప్పీలుదారు తన వ్రాతపూర్వక వివరణలో ప్రత్యేకంగా అభ్యర్థించారు. ఈ పిటిషన్ను దిగువ న్యాయస్థానం నమోదు చేసినప్పటికీ, దిగువ న్యాయస్థానం ఆ అంశంపై అస్సలు దృష్టి పెట్టలేదు. వ్యభిచారము ఆధారంగా విడాకుల కేసులో, వ్యభిచారము చేసే వ్యక్తి ఒక అవసరమైన పక్షం మరియు ప్రస్తుత కేసులో రెండవ

ప్రతివాదిగా ఉండాలి. కానీ, ప్రతివాది/భర్త వ్యభిచారానికి పాల్పడినట్లుగా ఆరోపించబడిన వ్యక్తిని రెండవ ప్రతివాదిగా చేర్చేందుకు విఫలమయ్యాడు మరియు అందువల్ల O.P. అవసరమైన పక్షం ని చేర్చకపోవడంతో తిరస్కరణకు గురైంది. ఉదయ్ నారాయణ్ బాజ్పాయ్ వర్సెస్ శ్రీమతి కుసుమ్ బాజ్పాయ్ కేసు లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా మేము మా దృష్టిలో పటిష్టంగా ఉన్నాము. {AIR 1975 All. 94]."

13. Ch.పద్మావతి కేసులో (2 పైన పేర్కొన్న), పేరా 12 లో ఈ క్రింద విధంగా గమనించబడింది:-

"హిందూ వివాహ చట్టము కింద రూపొందించిన నిబంధనలలోని రూల్ 8 లో ఉన్నదానితో ఇది గణనీయంగా పరిగణించబడుతుంది, ఇది ఈ క్రింది విధంగా ఉంది:

"సహ-ప్రతివాది.-(1) భర్త యొక్క పిటిషన్ ప్రతివాది పై వ్యభిచారము ఆరోపించినట్లయితే, వ్యభిచారం చేసినట్లుగా ఆరోపించబడిన అతను జీవించి ఉన్నట్లయితే, అతడిని పిటిషన్‌లో సహ-ప్రతివాదిగా చేర్చాల్సి ఉంటుంది.

అయితే, సరైన విచారణలు చేసినప్పటికీ వ్యభిచారి యొక్క పేరు, గుర్తింపు లేదా ఆచూకీ పిటిషనర్‌కు తెలియకపోతే, అలా చేయడం న్యాయమైనదని మరియు సముచితమైనదని కోర్టు సంతృప్తి చెందితే, పిటిషనర్ దరఖాస్తు చేసినప్పుడు, సహ-ప్రతివాదిగా పేరు చెప్పడం అవసరం లేదని పొందుపరుచబడినది.

(2) హిందూ వివాహ చట్టము సెక్షన్ 13 (2) క్రింద ప్రతి పిటిషన్లో పిటిషనర్ ఆ విభాగంలో పేర్కొన్న 'ఇతర భార్య' ని సహ-ప్రతివాదిగా చేయాలి.

(3) హిందూ వివాహ చట్టం సెక్షన్ 11 కింద ప్రతి పిటిషన్ లో, సెక్షన్ 5(1) లో పేర్కొన్న నిబంధన ఉల్లంఘించబడింది అనే ఆధారంతో, అప్పీలు దారుడు, వివాహ సమయంలో ఆరోపించబడిన భాగస్వామి జీవించి ఉన్నట్లయితే సహ-ప్రతివాదిగా చేయాలి."

ఇక్కడ మొదటి క్లాజ్ సంబంధితమైనది. ఈ నిబంధనను తొలగించటానికి స్పష్టమైన నిబంధన లేదు. ఎక్కడైతే భర్త యొక్క పిటిషన్‌లో ప్రతివాది తరపున వ్యభిచారం ఆరోపించబడుతుందో, సంబంధిత వ్యక్తి (అనుమానిత వ్యభిచారి) జీవించి ఉంటే, క్రింద పొందుపరిచిన నిబంధనకు లోబడి అతనిని ఆ పిటిషన్‌లో సహ-ప్రతివాదిగా చేర్చాలని ముఖ్యంగా ఈ నిబంధనలో స్పష్టంగా చెప్పబడింది. కానీ ఈ నిబంధన ఇక్కడ వర్తించదు ఎందుకంటే ఆరోపిత వ్యభిచారి గుర్తింపు అప్పీలు దారుడికి తెలియదని పార్టీలు చెప్పట్లేదు. ఈ నియమం అమలు చేయాలంటే, తప్పకుండా ఆరోపిత వ్యభిచారి సహ-ప్రతివాదిగా చేయబడాలి తద్వారా కేసు సమర్థంగా పరిష్కరించబడుతుంది. ఇది సెక్షన్ 13 (1) (ఐ) యొక్క సవరించిన నిబంధనను అమలు చేయడం వల్ల, అదే నిబంధన అనవసరమైందా అనే దానిపై ఆధారపడి ఉంటుంది."

14. రాధికా @ M.లావణ్య కేసులో (3 వ పైన పేర్కొన్న), భార్య వ్యభిచారి అని భర్త ఆరోపించి విడాకులు కోరినట్లయితే, హిందూ వివాహ చట్టము కింద రూపొందించిన నిబంధనలలోని రూల్ 8 ప్రకారం వ్యభిచారము పెట్టుకున్న వ్యక్తి ని పార్టీగా చేర్చడం తప్పనిసరి అని పేర్కొంది. చట్టబద్ధమైన నియమం యొక్క ఉద్దేశ్యం కేవలం పబ్లిక్ పాలసీ ఆధారంగా కుట్ర మరియు **హత్యలను** నివారించడం మాత్రమే కాకుండా, అలాగే పార్టీల మధ్య వివాదాన్ని సమర్థవంతంగా మరియు సంపూర్ణంగా తీర్పు ఇవ్వటానికి సహాయపడుతుంది. ప్రస్తుత కేసులో, పిటిషనర్-భర్త, వ్యభిచారం చేసిన వ్యక్తి పేరును 'అశోక్' గా సూచించినప్పటికీ, అతనిని సహ-ప్రతినిధిగా చేర్చలేదు. అందువల్ల, వ్యభిచారం చేసిన వ్యక్తిని సహ-ప్రతివాదిగా చేర్చనందున ఈ తీర్పు అస్థిరమైనది.

15. ప్రస్తుత కేసులో, పిటిషనర్-భర్త తన భార్య-ప్రతివాది క్రూరత్వం మరియు క్రాంతి కొండపల్లి అనే వ్యక్తితో వ్యభిచారము చేసినందున విడాకులు కోరుతూ O.P. దాఖలు చేశారు మరియు ఆ వ్యక్తిని O.P. లో ప్రతివాది నెం.2 గా చేర్చాలని కోరారు.

16. అంతే కాకుండా, ప్రతివాదితో వ్యభిచారము పెట్టుకున్నాడనే కారణంతో క్రాంతి కొండపల్లి భార్య అతనిపై విడాకులు కోరుతూ O.P. దాఖలు చేసింది, ఆ కేసును తీర్పు ఇచ్చినట్లు రికార్డుల పరిశీలన వెల్లడిస్తుంది.

17. వ్యభిచారము నిర్ధారణ చేస్తే, అది వ్యభిచారము చేసే వ్యక్తి ప్రయోజనాలకు ప్రతికూల ప్రభావం చూపుతుందని గమనించవలసిన అవసరం ఉంది, తనను తాను రక్షించుకోవడానికి మరియు

వ్యభిచారము యొక్క వాదనను ఖండించడానికి అతనికి అవకాశం ఇవ్వాలి, ఆ వ్యభిచారము చేసే వ్యక్తిని ప్రొసీడింగ్సుల్లో భాగస్వామిగా చేర్చడం వల్ల అది వివాదాన్ని సమర్థవంతంగా మరియు సంపూర్ణంగా తీర్పు ఇవ్వడంలో కోర్టుకు సహాయపడుతుంది.

18. తదుపరి, వ్యభిచారి అని ఆరోపించి విడాకులు కోరినట్లయితే, హిందూ వివాహ చట్టము, 1955 కింద రూపొందించిన నిబంధనల లోని రూల్ 8 ప్రకారం వ్యభిచారము పెట్టుకున్న వ్యక్తి పిటిషన్ లో సహ ప్రతివాదిగా చేర్చడం తప్పనిసరి.

19. తన భర్త మరియు ప్రతివాదికి మధ్య నిరంతర సంబంధం ఉందని పేర్కొంటూ వ్యభిచారం చేసిన క్రాంతి కొండపల్లి యొక్క భార్య దాఖలు చేసిన థర్డ్ పార్టీ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకోవడంలోవిచారణ కోర్టు విఫలమైంది .

20. ఆక్షేపిత ఉత్తర్వులో, విడాకుల ప్రొసీడింగ్సుల్లో అతడిని చేర్చడానికి ప్రతిపాదిత పక్షం అంటే వ్యభిచారం చేసే వ్యక్తి సరైన మరియు అవసరమైన పక్షం అని చూపించడానికి ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు రికార్డులో లేవని విచారణ కోర్టు గమనించింది.

21. అందువల్ల, ప్రస్తుత కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులలో మరియు పైన పేర్కొన్న తీర్పులలో ని ప్రతిపాదనల దృష్ట్యా, ఈ న్యాయస్థానం పరిగణించదగిన అభిప్రాయం ఏమిటంటే, వ్యభిచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రాంతి కొండపల్లి O.P. కి అవసరమైన మరియు సరైన పక్షం, మరియు వాస్తవానికి, అతనిని చేర్చకుంటే O.P. కొట్టివేయబడుతుంది. పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తును కొట్టివేయడంలో విచారణ కోర్టు చట్టవిరుద్ధతకు పాల్పడింది, అందువల్ల, ఆక్షేపిత ఉత్తర్వు నిలకడలేనిది మరియు పక్కన పెట్టబడటానికి బాధ్యత వహిస్తుంది.

22. తదనుగుణంగా, ఈ సివిల్ రివిజన్ పిటిషన్ అనుమతించబడింది మరియు O.P.No.489/2020 లోని I.A.No.277/2021 లో హైదరాబాద్ లోని 1వ అదనపు కుటుంబ న్యాయస్థానం ఆమోదించిన 14.09.2022 నాటి ఉత్తర్వు పక్కన పెట్టబడినది. ఒ. పి. లో ప్రతివాది నెం. 2 గా క్రాంతి కొండపల్లిని చేర్చాలని కోరుతూ దాఖలు చేసిన I.A No.277/2021 అనుమతించబడింది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు లేవు.

23. ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా పెండింగ్లో ఉంటే, అవి మూసివేయబడినాయి.

★★★★★★★